తెలంగాణ భాషా దినోత్సవం

ప్రజాకవి కాళోజీ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా వ్యాప్తంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. నిజాం రాజ్యాంగ సంస్కరణలకు నిరసనగా తన కవితా శక్తిని ఉపయోగించి దిక్కర స్వరం వినిపించిన కవి కాళోజీ అన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు


మహబూబాబాద్: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి


కురవిలో తెలంగాణ భాషా దినోత్సవం..


కేసముద్రం: శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో..


దోర్నకల్: తహసీల్దార్ కార్యాలయంలో..


మహబూబాబాద్: కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చైర్మన్ నవీన్


మహబూబాబాద్ అర్బన్: కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు


తొర్రూరు: సంక్షేమ బాలికల గురుకులంలో కాళోజీకి నివాళి..

క్లుప్తంగా

బీఎస్పీ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేష్



మహబూబాబాద్ అర్బన్: బీఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన గుజ్జునూరి నరేష్‌ను నియమించినట్లు బీఎస్పీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఐనాల పరశురాములు శనివారం తెలిపారు.

విజయవంతం చేయాలి

కేసముద్రం: నేడు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే బీసీల సింహగర్జన బహిరంగసభను విజయవంతం చేయాలని బీసీ రాష్ట్ర నేత వద్దిరాజు కిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యధిక శాతంగా ఉన్న బీసీలు ఐక్యంగా ఉండి, రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగాని వేణు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చందాగోపి, దికొండ వెంకన్న, మోడెం రవిందర్‌గౌడ్, లింగాల పిచ్చయ్య, రాపోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పథకాల అమలులో రాష్ట్రం నంబర్‌వన్



మరిపెడ రూరల్: ప్రజాసంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలుస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని వీరారం ఎస్సీ కాలనీకి చెందిన 30 కాంగ్రెస్ కుటుంబాలు సర్పంచ్ అజ్మీర పద్మహరినాయక్ ఆధ్వర్యంలో బీచ్‌రాజ్‌పల్లి గ్రామంలో జిల్లా చైర్మన్ గుడిపూడి నవీన్ నేతృత్వంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అజ్మీర జిక్కినారాయణ, మాజీ సర్పంచ్ నర్సయ్య, గ్రామ అధ్యక్షుడు మునేష్, నాయకులు నర్సయ్య, మల్లయ్య, వెంకన్న, రవి పాల్గొన్నారు.

ప్లాంట్ పరిశీలన

దోర్నకల్: మండలంలోని చాప్లాతండా ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన గోబర్ గ్యాస్ ప్లాంటును శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పర్యవేక్షణాధికారి సంపత్ పరిశీలించారు. చాప్లాతండా గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి గ్రామపంచాయతీ కార్యాలయంలో పలురికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ పాండు నాయక్, ఎంపీడీఓ చలపతిరావు, ఎస్‌బీఎం మేనేజర్ రవికుమార్, కార్యదర్శి సంపత్, ఈజీఎస్ ఏపీఎం మధు పాల్గొన్నారు.

విముక్తి పోరాటాలకు మార్గదర్శి 'మావో'



నెల్లికుదురు/బయ్యారం/తొర్రూరు/కొత్తగూడ/నెహ్రూసెంటర్: విముక్తి పోరాటాలకు మార్గదర్శి మావో అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న కొనియాడారు. శనివారం మావో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న, మండలాల సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య, బయ్యారం మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, నాయకులు ఇరుగు అనిల్, రామోజీ, రమేష్, నిఖిల్, యాకయ్య, లచ్చయ్య, భద్రయ్య, ధనుంజయ, రమేష్, వెంకన్న, గుట్టయ్య, అప్పయ్య, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

తొర్రూరు రూరల్: గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని చింతలపెల్లి గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఐమాస్ట్ లైట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఈనెపెల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ పాపిరెడ్డి, నాయకులు వెంకన్న, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సేవాలాల్‌సేన ఆవిర్భావ దినోత్సవం

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దరావత్ వెంకన్న నాయక్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్‌నాయక్, జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ హనుమానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో దేశం అధోగతి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు

మరిపెడ: కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశం అధోగతి పట్టిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దినేని రాంచందర్‌రావు అన్నారు. శనివారం మరిపెడ మండలం కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు బింగి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 2004 నుంచి 2014 వరకు పాలన చేపట్టిన కాంగ్రెస్‌కు అనేక కుంభకోణాలకు పాల్పడ్డ చరిత్ర ఉందన్నారు. దీంతో ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్న ఉద్దేశంతో మోదీకి పట్టం కట్టారన్నారు. నేడు మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఆత్మీయ సమ్మేళనానికి బీజేపీ నాయకులు ఈటేల రాజేందర్, గరికపాటి మోహన్‌రావు, జాతీయ నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డోర్నకల్ నియోజక వర్గ బాధ్యులు గుగులోతు లక్ష్మణ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్య కాంతమ్మ, నియోజక వర్గ కన్వీనర్ తార పూర్ణచందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బింగి రమేష్, పట్టణ అధ్యక్షుడు లింగం, దేవానాయక్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాంచందర్‌రావు

టికెట్ కోసం దరఖాస్తులు

కేసముద్రం: మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల నుంచి బీజేపీ తరపున ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలంటూ శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు కేసముద్రంస్టేషన్ శివారు బడితండాకు చెందిన భుక్యా బాలునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దవంగర: పాలకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో శనివారం దరఖాస్తు చేసుకున్నాడు.

దోర్నకల్: డోర్నకల్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ బీజేపీ జిల్లా నాయకురాలు గుగులోత్ దేవిక శనివారం పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆమె కుమారుడు డాక్టర్ శ్రీచరణ్ దేవిక తరపున అధిష్టానానికి దరఖాస్తు అందించాడు.

మానుకోట అసెంబ్లీ టికెట్ ఇవ్వాలి


బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న సీతయ్య, నాయకులు

మహబూబాబాద్ అర్బన్/గూడూరు: 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మానుకోట అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని బీజేపీ కార్యవర్గ సభ్యుడు, జిల్లా మాజీ అధ్యక్షుడు యాప సీతయ్య కోరారు. శనివారం బీజేపీ ప్రజాదీవెన యాత్ర సందర్భంగా మానుకోట నియోజకవర్గంలో మచ్చెర్ల బొట్టివాగు సమీపంలో సమ్మక్క-సారలమ్మ గద్దెల మీద ఎమ్మెల్యే దరఖాస్తు ఫాం పెట్టి యాప సీతయ్య పూజలు నిర్వహించారు. బైక్ ర్యాలీని గూడూరు, కేసముద్రం మీదుగా మానుకోట మున్సిపల్ రిధిలోని హనుమాన్ దేవాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీఓ రాష్ట్ర కన్వీనర్ కాలేరు నేతాజీ, మానుకోట అసెంబ్లీ కన్వీరన్ మోసంగి మురళి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయినపల్లి లక్ష్మణ్‌రావు, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇందు భారతి, నాయకులు జల్లి ప్రశాంత్, మారగాని రాజ్‌గౌడ్, మల్లం యశ్వంత్, గణేష్, రాము, మురళి, రవీందర్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సంపత్, రాజేష్, విజేందర్, వీరన్న, రమేష్, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

ఐక్యతతోనే ఎరుకల సమస్యల పరిష్కారం

తొర్రూరు/పెద్దవంగర: ఐక్యతతోనే ఎరుకల సమస్యల పరిష్కారం సాధ్యమని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం(టీపీవైఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్‌లో టీపీవైఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో శనివారం ఎరుకల మహిళల రణభేరి సభను నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 70 లక్షల మంది ఎరుకల సామాజికవర్గ ప్రజలు ఉన్నారని, వారంతా సామాజికంగా, ఆర్థికంగా చితికిపోయారన్నారు.ఎరుకలు చైతన్యవంతులై రాజ్యాధికారం దిశగా సాగాలన్నారు. కార్యక్రమంలో అంబర్‌పేట్ శంకర్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. శ్యామల, జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి, నాయకులు కోట ఎల్లేష్, రాయపురం శ్రీనివాస్, మాదగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న కుమార్, సంఘు నాయకులు

బంజారాల అభ్యున్నతికి పాటుపడాలి


మాట్లాడుతున్న నెహ్రూ రాథోడ్

గార్ల: బంజారాల అభ్యున్నతికి వివిధ స్థాయిలో ఉన్నత హోదాల్లో ఉన్న బంజార అధికారులు, ప్రజాప్రతినిధులు పాటుపడాలని ఆల్ ఇండియా బంజారా సేవ సంగ్ (ఏఐబీఎస్ఎస్) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ బానోత్ నెహ్రూరాథోడ్ అన్నారు. శనివారం బీఎస్ఎస్ పాఠశాలలో జరిగిన ఏఐబీఎస్ఎస్ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బంజారా కులస్తులందరిని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐబీఎస్ఎస్ జిల్లా కన్వీనర్‌గా మూడు బాలు చౌహాన్‌ను నియమించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు తేజావత్ జోగ్రాం నాయక్, జిల్లా ఇన్‌చార్జ్ బానోత్ బాస్కినాయక్ పాల్గొన్నారు.

'విగ్రహాల ప్రతిష్ఠ ఆగమశాస్త్రానికి విరుద్ధం'

తొర్రూరు: శవం ఊర్లో ఉన్నప్పుడే వల్మిడిలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన జరపడం సరికాదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. వల్మిడిలో సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ వ్యవహారం ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా జరిగిందన్నారు. భద్రాద్రిలో సీతమ్మ రామునికి ఏ వైపు ఉందో మంత్రి ఎర్రబెల్లి తెలుసుకోవాలన్నారు. ఆలయాన్ని సందర్శించి లోపాలు తెలిపిన ఝాన్సీరెడ్డిపై అవాకులు చవాకులు పేలడం దురదృష్ట కరమన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళా విభాగం అధ్యక్షురాలు పింగిళి ఉష, నాయకులు పాల్గొన్నారు.

భీమానాయక్ తండానుంచే 'గృహలక్ష్మి' ప్రారంభం

- ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్

నెల్లికుదురు: కేసీఆర్ నిద్రించిన భీమానాయక్ తండా నుంచే గృహలక్ష్మి పథకం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని తారాసింగ్ బావి తండాలో శనివారం హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేసీఆర్ బస చేసిన భీమానాయక్ తండాలోని గుగులోతు నారాయణ నాయక్ ఇంటి వద్ద గృహలక్ష్మి 10 మందికి ప్రొసీడింగ్ అందించి కొబ్బరికాయ కొట్టి గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను ఎక్కడ మరువలేదన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ శారద హనుము, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాస రెడ్డి, మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, యాసం రమేష్, కేసముద్రం జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, నాయకులు పాల్గొన్నారు.


గృహలక్ష్మి ప్రొసీడింగ్ అందిస్తున్న ఎమ్మెల్యే

ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం

గంగారం/కొత్తగూడ: రాష్ట్రంలో నిరంకుశపాలన కొనసాగిస్తున్నారని, దీంతో పేద ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రానున్నది ఇందిరమ్మ రాజ్యం అని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే, ఏఐసీసీ జాతీయ మహిళా కార్యదర్శి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. మండలంలో పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లు పాలించిందని, పేదలకు ఒరగబెట్టింది ఏమిలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందన్నారు. అనంతరం మండలంలోని కాటినాగారంకు చెందిన వడ్రంగి వృత్తి నైపుణ్యం ప్రదర్శించిన కృష్ణచారి దంపతులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి చల్ల నారాయణరెడ్డి, గంగారం, కొత్తగూడ జెడ్పీటీసీలు ఈసం రమ, పుష్పలత, యూత్ మండల అధ్యక్షుడు ముడిగ విజయ్‌రూప్‌సింగ్, సర్పంచ్‌లు సారక్క, మద్దెల సాంబయ్య, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

అంగన్‌వాడీల సమ్మెను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న నాయకులు

నెహ్రూసెంటర్: తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 11నుంచి జరగనున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, యూనియన్ నాయకులు స్నేహబిందు, ఎల్లారీశ్వరి అన్నారు. జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలన్నారు. అంగన్‌వాడీలను పర్మనెంట్ చేసి రూ.26వేల వేతనం ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కమిటీ సభ్యులు జరీనా, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నర్ర శ్రావణ్, నాగన్న పాల్గొన్నారు.

సీసీ రోడ్లతో తండాలకు మహర్దశ

కురవి: సీసీ రోడ్లతో తండాకు మహర్దశ పట్టిందని కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నేరడ శివారు కాకులబోడు తండా గ్రామంలో సీఎం ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5లక్షలు, జెడ్పీ నిధులు రూ.5లక్షలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ కౌసల్య, చొక్కయ్య, నాయకులు రవినాయక్, కిషన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: భూతగాదా విషయంలో జరిగిన గొడవ కారణంగా బాధితుడు భూక్య ఓంజి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏనుగు మహేందర్‌రెడ్డి అనే వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని మహబూబాబాద్ టౌన్ ఎస్సై వి.విజయ్‌రాంకుమార్ శనివారం తెలిపారు.

నెల్లికుదురు: మండలంలోని శ్రీరామగిరి గ్రామ శివారు పంతులు తండాకు చెందిన గిరిజన మహిళ గుగులోతు బుజ్జితో పాటు ఆమె కుటుంబపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ శనివారం రాత్రి తెలిపారు. పంతులు తండాకు చెందిన గుగులోతు బుజ్జికి బంజర గ్రామానికి చెందిన వారాల భాగ్యలక్ష్మితో వ్యవసాయ చెలుక వద్ద గొడవ జరుగగా గుగులోతు బుజ్జితోపాటు ఆమె కుటుంబంపై వారాల భాగ్యలక్ష్మీ కుటుంబ సభ్యులు దాడి చేసి గాయపరిచినట్లు బాధితురాలు కుమారుడు గుగులోతు రవి ఫిర్యాదు మేరకు భాగ్యలక్ష్మితోపాటు ఆమె కటుంబ సభ్యులు ఏడుగురిపై దాడి చేసిన ఘటనలో ఎస్సీ, ఎస్టీ అట్రసిటి కేసు నమొదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జీపీ కార్మికుడి మృతి

దంతాలపల్లి: మండలం బొడ్లాడ గ్రామంలో వాటర్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న రాపాక వీరయ్య (65) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. సర్పంచ్ సుశ్మగౌడ్, మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, తదితరులు నివాళులర్పించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

కురవి: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందినట్లు సీరోలు ఎస్సై రమాదేవి శనివారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. సీరోలు మండలం రేకుల తండా గ్రామానికి చెందిన తేజావత్ బాలాజీ(30) రెండేళ్ల నుంచి మద్యానికి బానిసై, అప్పులు ఎక్కువై మద్యం మత్తులో గత 6వ తేదీన ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆమె తెలిపారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు వివరించారు. మృతుడి సోదరుడు తేజావత్ నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆత్మహత్యలు నివారిద్దాం..

దంతాలపల్లి: ఆత్మహత్యలు వద్దు ఆత్మవిశ్వాసమే ముద్దు, కలిసి పని చేద్దాం.. ఆత్మహత్యలు నివారిద్దామని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ యూత్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిర్ర సతీష్, ఆర్ఐ నిజాముద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలు

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని అమీరుద్దిన్ బాబా దర్గాలో ఉర్సు ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. గంధం ఊరేగించి దర్గాకు చేరుకున్నారు. భక్తులు పూజలు చేశారు.

రైళ్లను పునరుద్ధరించాలి

దోర్నకల్: కరోనా సమయంలో రద్దయిన రైళ్లను పునరుద్ధరించాలని డీఆర్‌యూసీసీ మాజీ సభ్యుడు మైనుపాషా కోరారు. శనివారం ఖమ్మం పార్లమెంటు సభ్యుడు నామా నాగేశ్వర్‌రావును కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఓటరు నమోదుపై అవగాహన

గూడూరు: 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ అశోక్ కుమార్ అన్నారు. మండలంలోని దామరవంచ గిరిజన గురుకులంలో శనివారం ఓటరు నమోదు, వీవీ ప్యాట్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

పాలాభిషేకం

కురవి: మండలంలోని కందికొండ గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి వచ్చి పోయే భక్తుల సౌకర్యం కోసం మంత్రి సత్యవతిరాథోడ్ శాఖ ఐటీడీఏ నిధుల నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీబీ నాయక్ తండా సర్పంచ్ బోడ శ్రీను శనివారం పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో రవీందర్, వెంకన్న, బానోత్ సైదులు, బావుసింగ్, పాండు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

బయ్యారం: ఢిల్లీలో రైతుసంఘాలు చేసిన ఆందోళన ఫలితంగా రెండేళ్ల క్రితం మోదీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని కస్తూరినగర్‌లో శనివారం ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు వెంకన్న, మురళి, హోలీ, వీరన్న, నారాయణ, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓకు సన్మానం

కేసముద్రం: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ అంబరీష్‌ను శనివారం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాసు రవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ.. జిల్లాకు డీఎంహెచ్‌ఓగా బాధ్యతలను స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, నాగరాజు, శ్రీరాములు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

కేసముద్రం: అంగన్‌వాడీలకు కనీస వేతన రూ.26లు ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ డిమాండ్ చేశారు. శనివారం సమ్మె వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంగమ్మ, రజిని, నాగేంద్ర పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

గూడూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా చేసే పౌష్టికాహారంతో ఆరోగ్యవంతులుగా ఉంటారని సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మండలంలోని గుండెంగతోపాటు పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ మాసోత్సవం నిర్వహించారు.

సైబర్ మోసాలపై అవగాహన

దంతాలపల్లి: మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో పోలీసులు సైబర్ మోసాలపై శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై తారాసింగ్, కానిస్టేబుళ్లు వెంకటయ్య, ప్రకాష్‌రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ మృతి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సీపీఐ నాయకులు, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ దాస్యం రామ్మూర్తి (52) శనివారం తెల్లవారు జామున హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందాడు. సీతామహాలక్ష్మీ, ఉమా, వెంకటేశ్వర్లు, భూక్య నెహ్రూనాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్, కౌన్సిలర్లు, నాయకులు నివాళులర్పించారు.

కేంద్ర నిధులతో రాష్ట్ర పెత్తనం



మహబూబాబాద్ రూరల్: కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ఇచ్చే నిధులతో రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తమవంటూ పెత్తనం చేస్తున్నారని బీజేపీ గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. పల్లె పల్లెకు, ఇంటింటికీ బీజేపీ హుస్సేన్ నాయక్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సీత్లాతండా, వేంనూర్, చిన్న కిష్టాపురం, ఇందిరానగర్, ఉత్తరతండా గ్రామాల్లో శనివారం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పసుపులేటి నవీన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి బానోత్ శ్రీను, నాయకులు శశివర్ధన్ రెడ్డి, సిద్ధార్థరెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.